
ఉత్తర క్రియలు
మాకు ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి, మా ఇంటి దైవం శ్రీమతి కొణిదల రత్నమ్మ గారు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రుతాంజలి..
శ్రీమతి కొణిదల రత్నమ్మ గారు
మరణం 12-12-2024
తేది 26-12-2024
గురువారం ఉ॥ 09:00 గం॥లకు
నాయుడుపేట, పిచ్చిరెడ్డితోపులోని
మా స్వగృహము నందు "కర్మక్రియలు"
జరుపబడును.
ఇట్లు: భర్త: కొణిదల జగన్నాథం నాయుడు
కుమారుడు కొణిదల ప్రదీప్ నాయుడు


## వరసిద్ధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



2లో


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 26 డిసెంబర్ 2024 | పేజీలు 9




## వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

### టీటీడీ ఈఓ శ్యామలరావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ఈఓ శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12 తేదీలకు 1.20 లక్షల సర్వదర్శనం టోకెన్లు, ఈ టోకెన్లు జనవరి 9వ తేదీన ఉదయం 5గంటలకు జారీ చేస్తామన్నారు. మూడు రోజుల తర్వాత ఏ రోజుకారోజు ముందు రోజు ఇస్తామన్నారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదన్నారు.

**తిరుపతిలోని 8 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కౌంటర్లను తనిఖీ చేసిన టిటిడి ఈవో, అదనపు ఈఓ...** జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడురోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5గంటల నుండి 1.20లక్షల టోకెన్లు చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందురోజు టోకెన్లు జారీ చేస్తామని ఈఓ తెలిపారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, మునిసిపల్ గ్రౌండ్, శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగి పట్టెడలోని రామానాయుడుస్కూల్, ఎం.ఆర్. పల్లి స్కూల్‌లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4కౌంటర్లు కలుపుకుని మొత్తం 91కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం

మిగతా 2లో

## అవినీతి అక్రమార్కులను ప్రజా కోర్టులో శిక్షిస్తాం

### ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు

- కేసులు ఎదుర్కోవడం నాకు కొత్త కాదు
- భీమవరం గ్రామంలో విచ్చలవిడిగా ఇసుక దోపిడి
- సంపద దోపిడిని అడ్డుకోకపోతే అధికారులకు మూల్యం తప్పదు
- సిండికేట్లకు తలొగ్గం.. కేసులకు బెదరం
- కూటమి అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీసి సాక్ష్యాధారాలతో న్యాయస్థానం ముందు ఉంచుతాం
- ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా





**తిరుపతి, మేజర్‌న్యూస్:** దాసరి నారాయణరావు తీసిన 'పిచ్చోడి చేతిలో రాయి' సినిమా మాదిరిగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూటమినేతల ఇసుక, మట్టి, దోపిడి చూస్తుంటే పరిస్థితి చూస్తుంటే నిజమే అవుతుందని ఎన్డీసీసీబీ మాజీచైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా ఆందోళన వ్యక్తం చేశారు. తేదేపా నేతలు ఎక్కడచూసినా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్వగ్రామమైన భీమవరం గ్రామంలో స్వర్ణముఖి నదిలో హిటాచి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా బయటకి తరలించి టిప్పర్ల ద్వారా చెన్నైకి తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఇసుక బకాసురులను ప్రజాకోర్టులో శిక్షిస్తామని హెచ్చరించారు. ఇకపై మీ ఆటలు సాగవని మీ అవినీతి, అక్రమాలను ఎదురుకోవడానికి మేము పోరుబాట పడతామని అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తామని కోట్ల రూపాయల విలువైన ఇసుక, మట్టి తోడేసి విధ్వంసం చేయిస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. పూర్తిగా తేదేపా నేతలకే ఇసుక దందా జోరుగా సాగుతుంటే అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమార్కులకు సపోర్ట్ చేస్తున్న అధికారులను ప్రజా కోర్టులో శిక్షిస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు అందించే విషయంలో కూటమి ప్రభుత్వం

మిగతా 8లో

## చంద్రగిరిలో దంపతుల ఆత్మహత్య కలకలం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి పంచాయితీ కూచువారిపల్లిలో లత(45) సురేంద్రనాయుడు(50) దంపతులు ఆత్మహత్య సంఘటన పలు అనుమానాలకు దారితీస్తోంది. వివరాలు పరిశీలించగా తిరుపతిలో విద్యుత్తు లైన్ ఇన్స్పెక్టర్‌గా సురేంద్ర నాయుడు పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఇద్దరికి వివాహమై అమెరికాలో స్థిరపడ్డారు. సురేంద్రనాయుడు,



లత దంపతులు మామిడితోటలో చెట్టుకు ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన కూచువారిపల్లి గ్రామస్తులను కలిచివేసింది, విషయాన్ని తెలుసు కున్న పోలీసులు సంఘటానా స్థలానికి చేరుకుని గ్రామస్తుల ద్వారా ఆత్మహత్య కు గల కారణాలను సేకరించే పనిలో దిగారు. ఆత్మహత్యకు సంబంధించి ఎలాంటి విషయాలు తెలియరాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. సురేంద్రనాయుడు కుటుంబానికి ఎలాంటి ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాలు ఏమి లేవని స్థానిక గ్రామ ప్రజలు వెల్లడించారు.



## కాణిపాకంలో హనుమాన్ చాలీసా సంకీర్తన భజనలు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చైన్నైకి చెందిన ఉదయ్ కుమార్ శర్మ, చిత్తూరు జిల్లాలోని హనుమాన్ భక్తులు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సంకీర్తన భజనలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## రాజకీయ దురంధరుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ

### బీజేపీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర నాయుడు



వివరాలు 5లో

## వరసిద్ధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తోట చంద్రధనశేఖర్ కుటుంబ సమేతంగా బుధవారం రాత్రి దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈఓ కె. పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల తహిశీల్దార్ మహేష్, ఆలయ సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, పూతలపట్టు సిఐ కృష్ణా మోహన్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూజలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలను బిజెపి పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అబ్బూరి తాతయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలను గురించి కొనియాడారు. దేశానికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ పట్టణ అధ్యక్షులు రామన్న, ఆంజనేయులు, మాధవరెడ్డి, వెంకటేష్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, గబ్బిళ్ళ కోటూరు వరదరాజు నాయుడు, లోకనాథ నాయుడు,రమాదేవి, నక్క రామచంద్రయ్య, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దాసరపల్లి పంచాయతీ దసరా పల్లి చర్చి నందు చిత్తూరు టిడిపి పార్లమెంట్ కార్యదర్శి టి. హేమగిరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు,క్రైస్తవ సోదరులు, పాస్టర్లుకి కేక్ కట్ చేసి క్రిస్మస్శుభాకాంక్షలు తెలియజేస్తున్న చిత్తూరు టిడిపి పార్లమెంట్ కార్యదర్శి టి. హేమగిరి(చిట్టి) క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ దాసరాపల్లి క్రైస్తవ సోదరులు, పాస్టర్లు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగు యువత అధ్యక్షులు గుణశేఖర్,పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, యూనిట్ ఇంచార్జ్ నరేష్ రాయల్, జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు మనోజ్‌రాయల్ పాల్గొన్నారు.



## మండల బీజేపీ అధ్యక్షుడిగా జల్లా జ్యోతి రెడ్డి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా జిల్లా జ్యోతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బుధవారం భారతీయ జనతా పార్టీ రిటర్నింగ్ అధికారి జీకే చౌదరి, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో జల్లా జ్యోతి రెడ్డిని నూతన మండల అధ్యక్షులుగా ప్రకటించారు. జల్లా జ్యోతి రెడ్డి వరుసగా మూడోసారి అధ్యక్ష పదవితో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బిజెపి రిటర్నింగ్ అధికారికి నియోజకవర్గ ఇన్చార్జికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలపార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓజిలి, కురుగొండ పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రవర్తలతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మండలంలోని ఓజిలి ,కురుగొండ తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. కరుణ, ప్రేమ, దాతఅత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహౌన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని హితబోధ చేశారు. అనంతరం క్రీస్తు జన్మ వఅత్తాంతాన్ని పాస్టర్లు వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు గీతాలతో పిల్లల ప్రదర్శించిన పలుసాంస్కృత కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# వైకుంఠ ద్వార దర్శనం ఉచిత టోకెన్ల జారీ

**(మొదటిపేజీ తరువాయి)**

ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో శ్రీమతి గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్ లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్ ఫోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టిటిడి అధికారులు, పోలీసు, రెవిన్యూ అధికారులు ఉన్నారు.






# నాయుడుపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నాయుడుపేట టౌన్ మేజర్‌న్యూస్:** ఏసు ప్రభువు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను నాయుడుపేట వ్యాప్తంగా క్రైస్తవులు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. క్రిస్మస్ వేడుకలు నాయుడుపేట పట్టణంలో పలు చర్చిల్లో అంబరాన్నంటాయి. నాయుడుపేట పట్టణంలోని పలు చర్చిలు భక్తులతో కిటకిట.. ప్రత్యేక ప్రార్థనలతో ఏసు నామస్మరణతో చర్చిలో మారుమోగాయి. క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. చర్చిల్లో సందడి వాతావరణం కనిపించింది మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోతున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో నేడు చర్చిలు కిటకిటలాడుతున్నాయి. చిన్నారులు వేషధారణలతో ఆకట్టుకుంటున్నారు. అర్థరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా భారీ సెట్టింగులతో చర్చిలు కళకళలాడుతున్నాయి. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేస్తున్నారు.



## రేపు మామిడి పంటపై అవగాహనా సదస్సు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మామిడి ఇతర ఉద్యాన పంటలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పెనుమూరు పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పసపల హరికృష్ణారెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సు ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పులిగుండు వద్ద నిర్మించిన మ్యాంగో భవనంలో జరుగుతుందని వారు తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలచే రైతులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు, మండలంలోని మామిడి ఇతర ఉద్యాన పంటల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. వివిధ మందుల కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. అలాగే ఖాదీ బోర్డు, జిల్లా ఉద్యాన శాఖ ద్వారా నిర్వహిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తారని వారు తెలియజేశారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థనా మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రవర్తలతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మండలంలోని అక్కగారిపేట, చెంబేడు, చెన్నప్ప నాయుడు పేట,పునభాక, కలవకూరు,భీమవరం తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. కరుణ , ప్రేమ, దాతత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహౌన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని హితబోధ చేశారు. అనంతరం క్రీస్తు జన్మ వఅత్తాంతాన్ని పాస్టర్లు వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు గీతాలతో పిల్లల ప్రదర్శించిన పలుసాంస్కృత కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.





## ఎమ్మెల్యేకి వసంత్ కుమార్ శుభాకాంక్షలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ని టీడీపీ తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పంట్రంగం వసంత్ కుమార్ బుధవారం కలిసి క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పంట్రంగం వసంత్ కుమార్ మాట్లాడుతూ సునీల్ కుమార్ లాంటి ఎమ్మెల్యే గూడూరుకు దొరకడం మన అదృష్టం అన్నారు.

## బాలయేసు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**దక్కిలి, మేజర్‌న్యూస్:** దక్కిలిలోని బాలయేసు చర్చిలో బుధవారం యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసు ప్రభువు పుట్టుక గురించి బిఎన్ఎస్ఎస్ డైరక్టరు పి.ప్రాన్సీస్, దక్కిలి పాదర్ విన్నయ్యలు క్రైస్తవ సోదరులకు వివరించారు. ఏసు ప్రతి మను చర్చి ఆవరణలో ప్రదర్శిస్తూ ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఇక్కడ మంగళవారం రాత్రి నుంచి మొదలైన ప్రార్ధనలు బుధవారంతో ముగిశాయి. ఉదయం క్రిస్మస్ కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు దీవేనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దక్కిలి ఎంఇఓ జగదీష్ బాబు పాల్గోన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడుకి సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడుగా బోడిరెడ్డి అశోక రెడ్డిని ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్ర ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అశోక రెడ్డిని బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

## షేక్ హసీనాకు ఎస్వీయు డాక్టరేట్



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సాదుపేటకు చెందిన యూసఫ్ భాష రహమతున్నీసాల ప్రథమ పుత్రిక షేక్ హసీనాకు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేటు ప్రదానం చేసింది. గణితశాస్త్ర విభాగంలో "సమ్ స్టడిస్ ఆన్ (సిగ్మా, వన్) రివర్స్ డెరివేషన్ ఇన్ రింగ్స్" అనే అంశంపై ఆచార్య ప్రొఫెసర్ సి.జయసుబ్బారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను షేక్ హసీనాకు డాక్టరేటు ప్రధానం చేసింది. డాక్టరేటు పొందిన హసీనాను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్టర్ ఉన్నతాధికారులు, గణిత శాస్త్ర విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధనా విద్యార్థులు, కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## హర్షితకు 38వ ర్యాంక్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన డాక్టర్ బి. హర్షితకు ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా ఎయిమ్స్ పీ.జీ. (ఐఎన్ఐసియిటి) ఎంట్రెన్స్ టెస్ట్‌లో 99.935 పర్సంటైల్‌తో 38వ ర్యాంకు సాధించా రు. గత నెల 10వ తేదీన ఎయిమ్స్ పీ.జీ. (ఐఎన్ఐసియిటి) ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. గత నెల 16వ తేదీన వచ్చిన ఫలితాల్లో డాక్టర్ బి.హర్షిత ఉత్తమ ఫలితాలను సాధించారు. పి.జి ఐఎంయిఆర్ చండీగర్‌లో జనరల్ మెడిసిన్ సీటు సాధించారు. హర్షిత పలమ నేరు పట్టణంకు చెందిన డాక్టర్ కె.సావిత్రి, డాక్టర్ బి.సుబ్రమణ్యంల ద్వితీయ కుమార్తె డాక్టర్ బి.హర్షిత ఎంబిబిఎస్ డిగ్రీ ఇటీవల కర్నూలు మెడికల్ కాలేజీలో పూర్తి చేశారు. తల్లిదండ్రులు తమ కుమార్తె విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హర్షిత అక్క బావ కూడా డాక్టర్లే కావడం గమనార్హం. అమ్మాయికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు భూ సేకరణకు సహకరించండి: ఆర్డీఓ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సత్యవేడు మండలంలోని ఇరుగళం, కొల్లడం, పెద్దేటి, రైతులతో బుదవారం సమిక్ష సవేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శ్రీసిటి, సెజ్‌లో కంపినీలు నిర్మించుకునేందుకు రైతులు వ్యవసాయ భూములను సేకరించాలని దానికి తగిన నష్టపరిహారం చెల్లించేందుకు యాజ మాన్యం సిద్దంగా ఉందని అన్నారు. భూసేకరణకు రైతులు సహకరించాలన్నారు. దీంతో మీ కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలనాధికారి కె.రవి కుమార్, టి.వి. సుబ్రమణ్యం, తహాశిల్దార్లు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు... ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరులో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణంలో జరిగిన వేడుకలలో పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసిపలుచోట్ల పాల్గొన్నారు. పట్టణంలోని ఏటీఎమ్ సర్కిల్‌లోని సీఎస్ఐ చర్చి గుడియాత్తం రోడ్డులోని నూతన సీఎస్ఐ చర్చ్, శ్రీనగర్ కాలనీలోని క్రిస్టియన్ అసెంబ్లీ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సీఎస్ఐ చర్చి నందు మొక్కలను నాటారు. క్రిస్టియన్ అసెంబ్లీ చర్చలో పేదలకు బెడ్ షీట్లను పంపిణీ చేశారు. క్రీస్తు చూపిన శాంతిమార్గంలో అందరూ నడుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తదనంతరం పలమనేరు మున్సిపల్ మాజీ ఎక్స్ కోఆప్షన్ సభ్యులు దివంగత ఎలిజర్ కుటుంబంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. చివరగా మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ సునీత నాగరాజు స్వగృహం, మాజీ పంచాయతీ వైస్ చైర్మన్ స్వర్ణ కుమారి గృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వి. కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, రాంబాబు, గంగవరం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, యువత అధ్యక్షులు గిరిధర్ గోపాల్, పట్టణ నాయకులు ఆర్.బి.సి.కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, దీపికా కృష్ణమూర్తి, గిరి, ఖాజా పీర్, మదన్, శ్రీధర్, కిరణ్, బీ.ఆర్.సి కుమార్, కోటి, చిన్నీ, సుబ్బు, భాస్కర్ యాదవ్, శీను, సుధాకర్,సురేష్, అబ్దుల్లా, మురళీ, మోహన్, అమ్ములు, లోకేష్, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ

**ఆరూరు ఎంపీటీసీ భార్గవి, తెదేపా మండల కార్యదర్శి గిరినాయుడు ఆధ్వర్యంలో చీరలు, స్వీట్స్,పండ్లు పంపిణీ**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరూరు ఎంపీటీసీ భార్గవి, తెదేపా చిట్టమూరు మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు దంపతుల ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవులకు చీరలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పెద్ద దళితవాడలోని క్రైస్తవ కుటుంబాలకు తమవంతుగా క్రిస్మస్ కానుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఆరూరు దంపతులు, ఉన్నంతలో ఎదుటి వారికి సాయపడాలన్న ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సారధ్యంలో 30 క్రైస్తవ కుటుంబాలకు దుస్తులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం ఆనవాయితీగా ప్రతి సంవత్సరం తమ వంతు బాధ్యతగా కొనసాగిన్తున్నామన్నారు. క్రైస్తవులు గిరిబాబు నాయుడు దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బల్లి ఉదయ్ పాల్గొన్నారు.



## తాటి తోపులో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**పేదలకు బట్టలు, అన్నదానం చేసిన డాక్టర్ వేదనాయగం**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తిరుపతి రూరల్ మండలం తాటితోపులోని ఆంగ్లికన్ చర్చ్ ఆఫ్ ఇండియా సంఘంలో బుధవారం క్రిస్మస్ సంబరాలు డాక్టర్ వేద నాయగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆంగ్లం చర్చ్ ఆఫ్ ఇండియాలో మాడివేటర్ జాన్ సత్యకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ వర్తమానం ప్రజలకు అందించారు. ఆయన మాట్లాడుతూ పాపులను రక్షించుటకు ప్రభువైన ఏసుక్రీస్తు లోకానికి వచ్చి ఉన్నాడని యేసయ్య జననం లోకంలో ఉన్న ప్రతి ప్రజలకు సంతోషకరమైన సువార్తమానమని తెలిపారు ప్రియమైన యేసుక్రీస్తు లోకంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రేమిస్తున్నాడని చెప్పారు ప్రతి ఒక్కరికి తోడుగా ఏసుక్రీస్తు ఉంటున్నాడని, ప్రతి ప్రార్థనకు జవాబు ఇస్తున్నారన్నారు. అనంతరం డాక్టర్ వేదనాయగం మాట్లాడుతూ ఏసుక్రీస్తు చెప్పిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ప్రతి ఒక్కరు శాంతి సమాధానంలో జీవించాలని దేశ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరారు.



**1000 మంది పేదలకు బట్టలు...అన్నదానం...** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఆంగ్లికన్ చర్ఫ్ ఆఫ్ ఇండియా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ వేద నాయగం చేతుల మీదుగా సుమారు 1000 మంది పేదలకు అన్నదానం చేశారు. మహిళలకు చీరలు జాకెట్లతో పాటు పురుషులకు ప్యాంటు షర్టులను పంపిణీ చేశారు. ఈ క్రిస్మస్ సంబరాలలో బిషప్ రాబర్ట్, రేవరండ్ హేమంత్, రెవరెండ్ దేవానంద్ పాల్గొన్నారు. ఇంతకుముందు దేవకృషి దేవుని ఆరాధన చేసి మహిమ పరిచారు. సందర్భంగా భారీ క్రిస్మస్ ఏర్పాటు చేసి కట్ చేసి అక్కడికి వచ్చిన వారందరికీ పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాకు న్యాయం చేయండి

**శ్రీకాళహస్తి మండలం భీమవరం రైతు ఆవేదన**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలం భీమవరం గ్రామానికి చెందిన గోవిందు శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్లో ప్రెస్‌మీట్ నిర్వహించడం జరిగింది. 1992లో వెంకటసుబ్బయ్య అనే భూస్వామి దగ్గర భీమవరం గ్రామానికి సంబందించి సర్వే నెంబర్ 56/3. ఖాతా నెంబర్..356లో 24 సెంట్ల భూమిని కొనుగోలు చేసినట్టు, దానికి సంబందించిన మూల పత్రాలు అప్పట్లో సాక్షి సంతకాలతో వ్రాసి ఇచ్చిన అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది. 2003 లో రిజిస్ట్రేషన్ కూడా జరిగిందని, ఈ విషయం గ్రామస్తులందరికీ కూడా తెలుసని, కానీ గ్రామస్తులు ఎవరూ కూడా ఆ భూస్వాములైన వెంకటసుబ్బయ్య. పోలయ్య, శంకరయ్యలు ఎదురు చెప్పలేన పరిస్థితి ఏర్పడిందని. కావున 10 సంవత్సరాలగా మమ్మల్ని ఆభూమిలో అడుగు పెట్టనీయకుండా అడ్డగిస్తూ గొడవలు సృష్టిస్తున్నారని, మాకు న్యాయం చేయమని చెప్పి పోలీసుల దగ్గరికి వెళ్లినా ఎమ్మార్వో దగ్గరికి వెళ్లినా. ఆ భూస్వాములు. వాళ్ళ రాజకీయ పలుకుబడితో మాకు న్యాయం జరగనీకుండా చేస్తున్నారని. మా దగ్గర అన్ని రికార్డులు పక్కాగా ఉన్ననూ. మాకు న్యాయం జరగడం లేదని. మాకు న్యాయం చేయాలని చేతులు జోడించి ప్రాధేయపడ్డారు. భూస్వాములు అంతటితో ఆగకుండా, మా కుటుంబానికి సంబంధించిన టిడిపి సభ్యత్వాలను కూడా రద్దు చేయించి, మీకు దిక్కున్న చోటికి వెళ్లి చెప్పుకోండి. మేమైతే ఆ పొలంకి రానివ్వము. మీకు ఇవ్వము వీలైతే డబ్బులు కట్టిస్తాం, తీసుకోండి అంటూ హుకుం ప్రదర్శిస్తున్నారు, గోవిందు అనే రైతు నాకున్న భూమి ఇదే అని, నాకు ముగ్గురు పిల్లలని, దయచేసి నాకు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి నాకు న్యాయం చేయాలని కోరారు.



# రాష్ట్రాభివృద్ధిలో సీఎం చంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధిలో గురుజాల

**– టీడీపీ రాష్ట్ర నాయకులు షణ్ముగం**



**చిత్తూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వంలోని తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయితే చిత్తూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళుతున్న ఘనత ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌కి చెల్లుతుందని టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్, రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు షణ్ముగం పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి సంబంధించి షణ్ముగం లక్ష రూపాయలను చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఆ తలాకుతలం చేస్తే తమ కూటమి ప్రభుత్వ సీఎం చంద్రబాబు నాయుడు మళ్ళీ గాడిలో పెట్టి అభివృద్ధి పరంగా పరుగులు తీస్తున్నారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకున్న యువకిశోరం చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ చిత్తూర్ నియోజకవర్గాన్ని గతంలో ఏ ప్రజా ప్రతినిధి చేపట్టినటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను ముఖ్యమంత్రి ఆదేశానుసారం చేపడుతూ చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలను మారుస్తున్నారని కొనియాడారు. అత్యంత సమీపకాలంలో చిత్తూరు నియోజకవర్గ దశ మారడం తధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడిగా చిత్తూరు శాసనసభ్యులకు అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సభ్యత్వం నమోదులో కొంత పుంతలు

**- ఎమ్మెల్యే అభినందనలు**

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లో జరుగుతున్న సభ్యత్వ కార్యక్రమం లో భాగంగా రాష్ట్రంలో గూడూరు నియోజకవర్గం ముందు వరుసలో నిలవడంలో విశేషం కృషి చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వెంకటేష్‌ను ఎంఎల్ఏ అభినందించారు. బుధవారం అభినందన కార్యక్రమంలో మూడవ స్థానం లో గూడూరు విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు అసనాపురం వెంకటేష్ రావడం తో గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పెంచలకోన మాజీ ట్రస్ట్ బలోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే 4 వ స్థానంలో నిలిచిన వాకాడు మండలం బాబు కి రావడం కూడా ఆనందించ తగిన విషయం అని అన్నారు. నియోజకవర్గం లో 55,000 పై చిలుకు సభ్యత్వాలు నమోదు చేసి ఉన్నాము అని మాకు ఇచ్చిన లక్ష్యం మేరకు సభ్యత్వాలు పూర్తి చేసేందుకు నియోజకవర్గం లో నాయకులు అందరు సహకరించి పూర్తిచేయాలని అన్నారు. ఈ



కార్ర్యమంలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పులిమి శివకుమార్, బిల్లు చెంచురమయ్య, అబ్దుల్ రహీం , మస్తాన్ నాయుడు, వాటంబేటి శివకుమార్, యువత నాయకులు ప్రణీత్ యాదవ్, మువ్వ చరణ్,వేముల సునీల్, గుండల సందీప్, అరుణ్ కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# భరత జాతి గర్వించదగ్గ నేత అటల్ బిహారీ వాజ్ పేయి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి భరత జాతి గర్వించదగ్గ నాయకుడని బిజెపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక సంతపేట లోని 45 వ డివిజన్ కు చెందిన స్థానిక సుభాష్ చంద్ర బోస్ స్ట్రీట్ నందు బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనం తరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయం లో దేశ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సంత పేట మండల అధ్యక్షులు రామభద్ర, బిజెపి నాయకులు కరుణాకర్, సిద్దు, శేఖర్,రవికుమార్, డాక్టర్ మునిరాజా, చల్లూరి అమర్నాథ్, పండరీనాథ్, వెంకటసుబ్బయ్య చలపతి,.వేణుగోపాల్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### దళితులను కు కేటాయించిన కాలని స్థలానికి

# రెవెన్యూ సదస్సులో అక్రమార్కుల నుంచి మోక్షం కలిగేనా..?

**వి.కోట మేజర్ న్యూస్ :** మండలంలోని నెర్నిపల్లి గ్రామపంచాయతీ దయ్యాలపల్లి ఎస్సీ కాలనీకి సంబంధించి.నెర్నిపల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 193లో 2.44 సెంట్లు ప్రభుత్వం 1997లో భూసేకరణ చేసింది.దయ్యాలపల్లి ఎస్సీలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసింది.ప్రభుత్వం లేఅవుట్ వేసి స్థలాలు పంపిణీ చేపట్టింది.ఆమేరకు దళితులు పలువురు ఇల్లు నిర్మించుకున్నారు.భవిష్యత్తు అవసరాలకు కొంత స్థలాన్ని రిజర్వ్ చేశారు.ఇందులో ఓ చింత చెట్టు కూడా ఉంది.



చింత చెట్టు తమదేనంటూ స్థలాన్ని కాజేసేందుకు ఇదే గ్రామ పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు కన్ను వేశారు.ఎలాగైనా ఆక్రమించుకోవాలని పథకంపన్నారు.ఎస్సీ కాలనీ దారికి అడ్డంగా మట్టి దిబ్బలు తోలించారు.రాకపోకలకు ఆటంకం కలిగించారు.దళిత కాలనీవాసులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.తక్షణమే ఆక్రమణలు తొలగించి ఎస్సీ కాలనీ సరిహద్దులు సర్వే చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వో కి ఆదేశించారు. ఫిర్యాదారుడు ఎమ్మార్వో నీ కలువగా 27వ తారీకు నేర్నపల్లి పంచాయతీ లో రెవెన్యూ సదస్సు ఉన్నందువలన ఆరోజు దయ్యాలపల్లిలో ఎస్సీ కాలనీకి సంబంధించిన స్థలాన్ని సర్వే చేసి ప్రభుత్వ భూమికి సంబంధించిన బోర్డు ఏర్పాటు చేసి వస్తానని హామీ ఇచ్చారు.అయితే కలెక్టర్ కి అర్జీ ఇచ్చిన దళిత ఫిర్యాదారున్ని నీదగ్గర ఏ రికార్డులు ఉన్నాయో లేవాలంటూ స్థానిక వీఆర్వో రికార్డులు తేవాలని హుకుం జారీ చేశాడు. దళిత కాలనీకి సంబంధించిన రికార్డులు పూర్తి కలెక్టర్ కి సమర్పించానని చెప్పిన ఫిర్యాదారుడు. అయితే ఎమ్మార్వో చెప్పిన విధంగా రేపు ఈ సమస్య పరిష్కారం కాకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద త్వరలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

# 27, 28 తేదీల్లో "బంజారా జన్ సంఘ్" ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**-మూడే హరి చౌహన్ నాయక్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27,28 తేదీలలో (శుక్ర,శనివారం) రెండు రోజులపాటు స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని శ్రీనివాసా ఆడిటోరియం నందు బంజారా జన్ సన్ సొసైటీ ఆర్గనైజేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు "బంజారా జన్ సంఘ్"వ్యవస్థాపక అధ్యక్షుడు మూడే హరి చౌహన్ నాయక్ తెలిపారు.ఈ మేరకు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి చెందిన గోడపత్రికలను సంఘ్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ బృందం ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బంజారాల తరపున శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పద్య నాటకాలతో పాటు భక్తి భావ భరితమైన కళలను తెలియజేస్తూ,జాతీయస్థాయి భక్తి భావభరితమైన పౌరాణిక నాటకాలు, సందేశాత్మక సాంఘిక నాటికలు, వెంకటేశ్వర స్వామి కీర్తనలు, అన్నమయ్య కీర్తనలు,తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్ర అలాగే హదీరాం బాబాజీ యొక్క పాచికల ఉపన్యాసం, భరతనాట్యం,కూచిపూడి గిరిజన నృత్యం,కొండరెట్ల సంస్కృతి తదితర కార్యక్రమాలు ఈ రెండు రోజులపాటు నిర్వహిస్తామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో 108 మంది కళాకారులు, రాష్ట్ర క్యాబినెట్ లోని నలుగురు మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని అన్నారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు, కల్చరల్ అండ్ సినిమా ఆటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్,



కల్చరల్ కమిషన్ చైర్మన్ తేజస్విని, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,పెద్ద సంఖ్యలో కళాకారులు, రాష్ట్రస్థాయి గిరిజన నాయకులు పాల్గొంటారని తెలిపారు.కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బంజారా కులస్తులందరూ ఈ రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయికి ఘన నివాళులు: బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణం పాత మద్రాసు బస్టాండ్ కూడలిలో గరికపాటి రమేష్ బాబు ఏర్పాటు చేసిన అటల్ బీహారీ వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు, పుష్పగుచ్ఛాలుతో అలంకరణ చేసి, పుష్పాలతో ఘనంగా నివాలర్పించారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వాజ్ పేయి 1924 డిసెంబరు 25న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ నందు మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. అందరినీ తన మాటలతో మంత్రముగ్ధుల్ని చేసినా, పాలనలో చెరగని ముద్ర వేసినా, ఆయన నిర్ణయాలు శత్రువుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాయి. అదే విధంగా దేశ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన ఘనత వాజ్ పాయ్ కే దక్కుతుందని తెలిపారు. వాజ్ పేయి ఏనాడు అవకాశవాద రాజకీయాలు చేయలేదని, 1996లో ప్రధాని పదవికి రాజీనామా చేశారేతప్ప ఎంపీలను కొనుగోలు వంటి చర్యలకు పాల్పడలేదు. అదేవిధంగా 1999లో కూడా ఒక్క ఓటు తేడాతో లోకసభలో ఓడిపోయినప్పుడూ తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల వద్దకు వెళ్ళు అసాధారణ విజయం సాధించారు. అలాంటి భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీవాజపేయి శత జయంతి వేడుకలను శ్రీకాళహస్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు నిర్వహించడం జరిగిందని, వారికి కోలా ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేస్తూ మనమందరం వాజపేయి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో– కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ఎస్వీ రమణ, పుణ్యం డిల్లీ కుమార్, లింగాబతిన గోపాల్, అమర్, సజ్జల హరీష్, భరత్ నాయుడు, హరీష్ రెడ్డి, జజాల మురళీ, ఈమిడిసెట్టి మోహన్, దక్కిలి శివ, నాగశేషు, ఈదురు సురేష్, కొప్పల వాసు, సురేష్, నాని, సిద్ధూ, సాయి, తులసి తదితులున్నారు.



# క్రిస్టియన్ల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని కేబి లేఅవుట్ లో ఉన్న షెకీనా మినిస్ట్రీస్ చర్చ్, వెస్ట్ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఎమ్మెల్యేని చర్చి పాస్టర్స్ దీవించారు. జీసస్ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన కోరారు. అసూయ, ద్వేషాన్ని వీడి ప్రజలు సామరస్యంగా జీవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి నియోజకవర్గం ప్రజలపై జీసస్ ఆశీశ్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నలభైఏళ్ళ రాజకీయ జీవితంలో క్రిస్టియన్ ల పాత్ర ఎనలేనిదని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాస్టర్ లకు గౌరవ వేతనాన్ని అందించి గౌరవిస్తోందని ఆయన తెలిపారు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా చర్చల నిర్మాణం, పునరుద్దరణకు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు క్రిస్టయన్ ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. కాగా జరూసలేం యాత్రకు వెళ్ళేవారికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకురాలు, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, మురళీనాథ్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, చందు, వెంకటేశ్, మునస్వామి, ఆముదాల వెంకటేష్, ఆళ్వార్ మురళీ, వినోద్ రాయల్ , వన్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్, జానకి రామ్, శివ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** క్రిస్మస్ వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక దుర్గా నగర్ కాలనీ నందు గల 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ కుమార్ నివాసంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గం లోని ప్రజలకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి ప్రేమ దయ కరుణ భావాలు కలిగిన ఏసుక్రీస్తు కృపకు అందరూ పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ కార్పొరేటర్ వసంత కుమార్ ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# పక్షుల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ

**తడ మేజర్‌న్యూస్:** జనవరి 10 ,11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను సూళ్లూరు పేట ఆర్డీఓ ఈ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు బివిపాలెం పులి కాట్ లేక్‌ను, అటకానితిప్ప పక్షుల కేంద్రాన్ని నేలప ట్టు పక్షుల కేంద్రంలో, సూళ్లూరుపేట హైస్కూల్‌ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పక్షుల పండుగ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి పక్షుల పండుగకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిఐ పి. మురళీకృష్ణ, తడ ఎస్సై కే కొండప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సై వి బ్రహ్మనాయుడు, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, తడ తహశీల్దార్ శరత్ బాబు,సూళ్లూరుపేట తాసిల్దార్ నరసింహారావు, తడ ఎంపీడీవో ఎన్ విజయకుమార్, అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ,మత్స్యకార శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.





# రాజకీయ దురంధరుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి రాజకీయ దురంధరుడు అని చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక పిసిఆర్ సర్కుల్ నందు గల గాంధీ విగ్రహ కూడలి నందు బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు విచ్చేశారు. తొలత అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి ఘన నివాళి సమర్పించారు. అనంతరం వంద మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రవాణా వ్యవస్థ, రైలు మార్గాలు, ఎయిర్ లైన్స్‌లో నూతన వరవడిని తీసు కొని వచ్చి దేశంలో పండే పంటలను ఎగుమతి చేసి దేశ ఆర్థిక అభివృద్ధిని విశేషంగా పెంచడంలో కృషి చేశారన్నారు. నిరుపేదలకు అంతోదయ పథకం ద్వారా 35 కేజీల ఉచిత బియ్యం పంపిణీ చేపట్టారని, పేదలకు కిలో బియ్యం మూడు రూపాయలకే అందించే పథకాన్ని సైతం వాజ్ పేయి అమలు చేశారన్నారు. దేశ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహా నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి నేటి రాజకీయ నాయకులకు యువతకు ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మాజీఎంపీ దుర్గా రామకృష్ణ, రామ బద్ర, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బాబు పాల్గొన్నారు.





# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దారి ఏర్పాటు చేయండి : స్థానికుల విజ్ఞప్తి

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువై ఐనందున పూతలపట్టు మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శాశ్వతంగా దారి లేక విద్యార్థిని విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని స్థానికలు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1999 సంవత్సరంలో స్థాపించారు. అయితే సంబంధించిన జిల్లా అధికారులు పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి గురించి పట్టించుకోక పోవడం చేత పిచ్చి మొక్కలు నిండి ఉంది ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత దారి సౌకర్యం కల్పించకపోవడం చేత విద్యార్థిని విద్యార్థులు ఇల్లు మధ్యలో కళాశాలకు వెళుతున్నారు దీనితో ఇళ్లల్లో నివాసం ఉన్నవారు ఇల్లు మధ్యలో రావద్దండి అని అభ్యంతరం చేస్తున్నారు అని తెలిసింది ఈ కళాశాలలో సుమారు 120 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు ఈ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న కనీసం దారి కూడా నోచుకోలేని స్థితి ఏర్పడింది అని స్థానికులు వాపోతున్నారు ఈ ప్రభుత్వ కళాశాల ఎక్కడ వేసిన గొంగళి అన్న సందంగా ఉందని కనీసం విద్యార్థులు కూడా జాయిన్ అవ్వడానికి కూడా ఇష్టపడడం లేదని తెలిసింది ఇదివరకే ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల పట్ల అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై చొరవ చేసుకుంటే మరింత అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ప్రైవేటు కళాశాల దీటుగా ప్రతి ఏడాది విద్యార్థిని విద్యార్థులు జాయిన్ చేసుకోవడం కోసం వెళ్లాల్సి ఉంది ప్రిన్సిపల్, లెక్చరర్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేయకపోవడమే, అభివృద్ధికి నోచుకోకపోవడమే నిదర్శనం ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారి సమస్యపై గతంలో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు అనేక వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకపోయిందని ప్రిన్సిపాల్, లెక్చరర్, విద్యార్థిని, విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దారి కల్పించి అభివృద్ధికి కృషి చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.





# కాణిపాకం ఆలయంలో కొనసాగుతున్న భక్తులు రద్దీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో బుధవారం వేకుజమానుంచే అయ్యప్ప స్వామి భక్తులు క్యూలైన్లలో కిట కిట లాడుతూ స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండాఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ముందు జాగ్రత్త చేయగా తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ఆలయమునకు పోటెత్తుతున్న అయ్యప్పస్వాముల భక్తుల తాకిడి, శబరిమలై తలపిస్తున్న కాణిపాకం,కార్తీక మాసం కావడంతో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులు వారు ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శనం చేసుకుకొని తరువాత శబరమలై కి వెళ్లడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తులు, దేవస్థానం వారు అయ్యప్ప భక్తులకు పార్కింగ్ ప్రదేశాల్లో స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.



## జనహృదయనేత వాజ్‌పేయి ఘన నివాళి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** జనహృదయనేత, దార్శనికత గల రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజపాయ్ 100 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుడిపాల మండలం బొమ్మసముద్రం క్రాస్ లో వాజిపేయిచిత్రపటానికి ఘన నివాళి సమర్పించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న వాజ్పేయి దేశ అభివృద్ధి అనేక క్రియాశీల కార్యక్రమాలను చేపట్టారు .ముఖ్యంగా దేశం నాలుగు వైపులా కలిసేట్లు స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారిని ఏర్పాటు చేయడం, ఐటి టెలికాం రంగాలలో విశేష అభివృద్ధి, దేశ రక్షణ రంగంలో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించడం, సమాజంలోని అట్టడుగు స్థాయి వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరునట్లు చేయడం తదితర అంశాల్లో వాజ్పేయి ప్రభుత్వం విశేష కృషి చేసింది .అందుకే జయంతిని సుపరిపాలన దివస్ గా పరిగణిస్తారు. కార్యక్రమంలో చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్ , సాయి ప్రతాప్, దేవరాజ్, శేఖర్ , పెరుమాళ్ , శివాజీ , సుభాష్ గోపి, మధు కుమార్, స్టాలిన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోనేటిలో దూకి బాలుడి ఆత్మహత్య

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కోనేరులో దూకి బాలుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు వివరాల్లోకెళ్తే ఎంసివి కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కట్టకిందపాలెం చెందిన రెడ్డప్ప కుమారుడు శ్రీనివాసులు( 21) సోమవారం రాత్రి సెల్ ఫోన్ చూస్తుండగా తల్లిదండ్రులు తిట్టారు కలత చెంది అతను ఇంట్లో నుండి ఎక్కడికో వెళ్లిపోయారని తల్లి దండ్రులు మంగళవారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు పలుచోట్ల వెతకారు కోనేటి వద్ద గల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు రాత్రి నిద్రించారని అక్కడున్న కొంతమంది తెలుపగా కోనేటి ఆవరణలో అతని చెప్పులు ఉండటం వల్ల కోనేటిలో దూకిఆత్మహత్య చేసుకున్నాడేమో అని అనుమానంతో బుధవారం సిఐ శ్రీనివాసులు తమ సిబ్బంది, ఫైర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో కలిసి కోనేట్లో దిగి ఈతగాలతో వెతికించగా మృతదేహం లభ్యం అయింది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు .



## బాలయేసు పుణ్యక్షేత్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తడ మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగ సందర్భంగా తడలోని బాల యేసు పుణ్యక్షేత్రంలో బుధవారం క్రిస్మస్ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆలయ ఆవరణం అంతా ప్రత్యేక అలంకరణలతో పాటు యేసు క్రీస్తు జన్మము యొక్క విశిష్టతను తెలిపే బొమ్మలతో కూడిన పశువుల పాక ఏసుక్రీస్తు తో పాటు అప్పట్లో జరిగిన పరిస్థితులను బొమ్మల రూపంలో సజీవ సాక్ష్యంగా ఏర్పాటు చేశారు. అలాగే బాల యేసు ప్రతిమ కు చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాల యేసు వద్ద భక్తులు తమ ప్రార్థనలతో కోరికలను కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినమును పురస్కరించుకొని చర్చికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఫాదర్ ఆరోగ్య స్వామి ఆధ్వర్యంలో కేక్ లను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కూడి వచ్చిన చర్చి సభ్యులకు, ప్రభువు భక్తులకు ఏసుక్రీస్తు జన్మ ప్రాధాన్యతను ఫాదర్ ఆరోగ్య స్వామి తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

## శాంతి స్వరూపుడు ఏసుప్రభు



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రపంచ మానవాళి శాంతిని కోరుకుంటూ జీసస్ క్రైస్ట్ తన ప్రాణాలను త్యాగం చేశారని చిత్తూరు నగరం లోని గిరింపేట నందు గల షకినా చర్చ్ పాస్టర్ జోబ్ తెలిపారు. బుధవారం క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ని ప్రత్యేకంగా ముస్తాబు చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బైబిల్ వాక్యాలను చదివి క్రైస్తవులకు వినిపించారు. కుల మతాలకు అతీతంగా హిందువులు ముస్లింలు క్రైస్తవులు అందరూ చర్చికి వెళ్లి కొవ్వొత్తులను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా దేవరాజు కుమార్ రాజు



**కార్వేటినగరం మేజర్ న్యూస్ :** బిజెపి మండల నూతన అధ్యక్షుని ఎన్నిక జరిగినది. రాష్ట్ర పార్టీ ఆదేశాల అనుసరించి అన్ని మండలాలలో నూతన అధ్యక్షుని ఎన్నిక జరిగింది. కార్వేటినగరం మండల బిజెపి మండల అధ్యక్షుగా దేవలరాజు కుమార్ రాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జిల్లా కమిటీ నుండి ఎన్నికల అధికారిగా మణి వర్మ హాజరు కాగా, సీనియర్ నాయకులు యువరాజు, రామిశెట్టి రాజశేఖర్ పాపయ్య,కోదండ మొదలి, శివలింగం మునిరత్నం రెడ్డి, చంద్ర శేఖర్ రాజు, వివిధ పోలింగ్ బూత్ అధ్యక్షులు క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు కుమార్ రాజుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భవిష్యత్తులో మరి ఎంతో అభివృద్ధి పథంలోకి బిజెపి పార్టీని తీసుకువెళ్తానని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తానని నూతన అధ్యక్షులు శ్రీ కుమార్ రాజు తెలియజేశారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు అటల్ బిహార్ వాజ్పేయి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శెట్టిపల్లిలోని విక్టరీ బోర్డింగ్ బధిర పాఠశాల విద్యార్థులకు నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా ఉపాధ్యాయ మహిళలకు పసుపు, కుంకుమ, అన్నదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా శెట్టిపల్లిలోని విక్టరీ బోర్డింగ్ బధిర పాఠశాల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. వాజ్‌పేయి దూరదృష్టి వల్లే నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందన్నారు. సంస్కరణల ప్రతిపాదనలపై ఆయన స్పందించిన తీరు ఎన్నటికీ మరచిపోలేరు అని తెలిపారు.దేశం గురించి ఆయన ఆలోచించిన తీరు ఎప్పటికీ దేశం ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బిజె.రామ కృష్ణ, వేంకటపతి అడ్వొకెట్, పి. గోపీనాథ్, వెంకటరమణ బాబు, దిలీప్ కుమార్, కే.వి ప్రసాద్, నాను వెంకటరమణ, వి.ఎల్. సుబ్రమని, ఏపీఎస్ఆర్టీసీ బలరాం, కొత్తపేట కన్నన్, కంగుంది రాజేంద్ర, కంగుంది మంజునాథ్, బిజెపి శివ శంకర్, శివ రాయల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యగర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సూర్యగర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మానిటింగ్ కమిటీ మెంబర్ వెంకటరమణ అన్నారు ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్సీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యగర్ పథకం ద్వారా ఎటువంటి కరెంట్ బిల్లు కట్టకుండా ఉచిత కరెంట్ ఇస్తున్నదని ఈ పథకానికి అర్హులైన ఎస్సీ ఎస్టీలు సంబంధిత అధికారులు ఇంటి వద్దకు వస్తే వారికి మీ యొక్క కరెంట్ బిల్లును ఇచ్చి మీటర్ నెంబర్లను ఎంటర్ చేయించుకోవాలన్నారు. దీనికి ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు అయితే కంగా నెల్లూరు గ్రామంలో ఎస్సీ ఎస్టీ కుటుంబాల నుండి ఒక్కొక్క మీటరుకు 200రూపాయలు వసూలు చేశారనిఇది ఎంతవరకు న్యాయమని ఆయన అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి వసూళ్లకు పాల్పడకుండా సిబ్బందిని కట్టడిచేయాలన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**చౌడేపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వసంత పల్లి వెంకట్రమణ తను చేస్తున్న చిన్నపాటి ఉద్యోగమైనా అందులో నుంచి కొంత పోదుపు చేసుకొని ప్రతియేడు క్రిస్మస్ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నాడు.అదే విధముగా ఈ ఏడు కూడా క్రిస్మస్ సందర్భంగా 150 మంది పేదలకు దుప్పట్లు వెంకట్ర మణ, శాంతమ్మ ,తన కుటుంబ సభ్యులు,ఆసుపత్రి సిబ్బంది,108 సిబ్బంది చేతుల మీదుగా ఆసుపత్రి ఆవరణలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రమణ మాట్లాడుతూ సుమారు ఇరవై సంవత్సరాల క్రితం వచ్చిన ఆలోచన అని, డిసెంబర్ నెలలో చలి ఎక్కువగా ఉండటం వలన పేదప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నా రని, అటువంటి వారికి ఏదైనా సహాయం చేయాలనే ఆలోచన వ చ్చిందని, అందుకే తను చేస్తున్న చిన్న ఉద్యోగంలో కొంత పొదుపు చేసుకొని ప్రతియేడు కిస్మస్‌కు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు.

## వేగవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



కార్వేటి నగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ ఆదేశాల మేరకు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగలరాయ్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి నాగేశ్వరరాజు, కార్వేటినగరం పంచాయతీ యూనిట్ ఇంచార్జి మేళం రవి యాదవ్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పట్టణంలోని బూత్ నంబర్ 87లో జరిగింది. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ షేక్.సందాని, సెక్షన్ ఇంచార్జిలు హేమ మాలిని, చిరంజీవి పాల్గొన్నారు.

### శిష్ట సౌందర్య వల్లి సదాశివ ఆలయం కమిటీ అధ్యక్షులుగా కోదండపాణి

కార్వేటినగరం మేజర్‌న్యూస్: స్థానిక చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర ఆలయంలో నూతనంగా కార్యవర్గం ఎన్నుక నిర్వహించడం జరిగినది. ఆలయ కార్య నిర్వాహక అధ్యక్షులు బాల సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ అధ్యక్షులుగా కోదండ పాణి మొదలియార్, కార్యదర్శి రాజేంద్ర రెడ్డి ,కోశాధికారి కృష్ణ స్వామి రాజు , అనంతరం నూతన కమిటీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో చల్లా రామచంద్రారెడ్డి



**పుంగనూరు మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి బుధవారం పుంగనూరు పట్టణంలో క్రిస్మస్ వేడుకలులో పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా పట్టణ టిడిపి నాయకులుపోలీస్ గిరినివాసం వద్ద ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టి నియోజకవర్గ క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి సి.వి.రెడ్డి వెంకట మునిబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రాంబాబు గంగాధర్ మోపురి మోహన్ కంగా నెల్లూరువెంకటరమణ మహేష్ హరి భీంగనపల్లి మాజీ సర్పంచ్ రమణ వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాంపల్లి కృష్ణ జనసేన నాయకులు మండల అధ్యక్షుడు విరుపాక్షి చదలశివ కుమార్ రెడ్డి హరినాయక్ బాలాజీ నాయక్ బొట్టు శీను పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారం ఆలయం హుండీ ఆదాయం లెక్కింపు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో ఇటీవల నిర్వహించిన జాతర సందర్భంగా ఆలయంలో హుండీ ద్వారా ఒక లక్ష 30000 రూపాయల 370 రూపాయలు ఆదాయము వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడు రంగనాథ మొదలియార్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని షాలోమ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బి.సి నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమా,కరుణా, త్యాగానికి ప్రతీక క్రిస్మస్ పండుగ అని కొనియాడారు.మంచి మార్కులు సాధించిన పేద విద్యార్థులకు తమ విద్యా సంస్థలు ఆర్థిక సాయం అందించి వారి ఉన్నత విద్యకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిఎన్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఎన్.సునీల్ రాజు, డాక్టర్ ఎన్. సాగర్ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పోస్టర్ వి.సుబ్రహ్మణ్యం, పార్థిభన్ లు బీ.సీ నాగరాజ్ ను ఘనంగా సన్మానించారు.

## అలుపెరగని యోధుడు అటల్ బిహారీ వాజపేయి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి ఆలుపెరని యోధుడు అని జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురు కుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీలో మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతిని శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధా ని అటల్ బిహారీ సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అందించారని కొనియాడారు. అనంతరం అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, 78 బూత్ అధ్యక్షుడు మురళి, కొత్తపల్లి మిట్ట నాయకులు వాసు, చిన్నబ్బ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాని



**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** తన పల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలానికి చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. అనారోగ్యం, ఇతర సమస్యలతో బాధపడు తున్న బాధితులు ఎమ్మెల్యే పులివర్తి నాని ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి కోరగా ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపించారు. వాటిని స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అందించినందుకు స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళేబారాలకు తరలిస్తున్న ఆవుల లారీను పట్టివేత

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిసర ప్రాంతమైన భీంగానే పల్లి సర్కిల్ వద్ద ఆవులను కళేబరాలకు తరలిస్తున్న లారీను విశ్వహిందూ పరిషత్ కార్యదర్శులు అడ్డగించి వాటిని మార్కెట్ యార్డ్‌కు తరలించారు. వారు మాట్లాడుతూహిందువులు ఆరాధ్య దైవంగా భావించే ఆవులను కళేబరాలు తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాన్ బాల్ కుమార్ త్రిమూర్తి రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా దేవళ్ళ పరంధామయ్య



**పెనుమూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ పెనుమూరు మండల నూతన కమిటీ నియామకం బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జీకే చౌదరి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండలం నూతన కమిటీ నియామకాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెనుమూరు మండలం మండలాధ్యక్షురాలిగా గుత్తా ఉష, మండల ప్రధాన కార్యదర్శిగా దేవళ్ళ పరంధామయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా పరంధామయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్టతకు తనవంతు కృషిచేస్తానని, పార్టీలో తనకు పదవి కల్పించిన పార్టీ పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి లోని బాలింతలకు లైన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఫౌష్టికాహారం పపంఇణీ చేశారు. బుధవారం ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజెపి టౌన్ క్లబ్ ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నెల పాస్ట్ రీజియన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయిన్ ఆర్‌వి రావు దాతృత్వంతో నిరుపేదలైన తల్లి పిల్లలు కు పౌష్టికహారం మరియు దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం యాదవ్,సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్గ్, ట్రెజరర్ పసుపులేటి ప్రసాద్, మరియు క్లబ్ సభ్యులు ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ ఎస్‌ఎల్‌ఎన్ స్వామి, శివరాం గారు, సుధాకర్, హరికృష్ణ మరియు హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బందిలు పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని వాజ్‌పేయ్ సేవలు ఆదర్శనీయం



**గూడూరు, మేజర్‌న్యూస్:** దివంగత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి భారతదేశ పరిపాలనలో ప్రపంచానికి దిక్సూచి అయ్యారని గూడూరు అర్బన్ మండల పార్టీ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. బుధవారం గూడూరు రెండో పట్టణంలోని బాలసదనం హాస్టల్లో చిన్నారుల మధ్య మాజీ ప్రధాని, బిజెపి నాయకులు వాజ్ పేయి శత జయంతి వేడుకలను బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి గమనంలో నవసకానికి నాంది పలికిన వ్యక్తి వాజ్ పేయి అన్నారు.

## వాడవాడలా క్రిస్మస్ సంబరాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** క్రిస్మస్ సందర్భంగా వాడవాడలా ఘనంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా వేడుకలు పాల్గొన్నారు. చర్చిల వద్ద క్రోవోత్తులు వెలిగించి ప్రార్థన చేసి యేసు జనానికి తెలియజేసేలా ఏర్పాటు చేసిన బొమ్మలు ప్రత్యేకంగా ఆకర్షించింది. కార్వేటి నగరం బీసీ కాలనీ వద్ద వెలిసిన బేతేల్ షారోన్ చర్చి, యెహోవా హీరే ప్రార్థనా మందిరం, కార్నర్ చర్చి అల్లాగుంట వద్ద సీఎస్ఐ చర్చి, కొల్లాగుంట వద్ద వెలసిన సి ఎస్ ఐ చర్చిలో ప్రతి గ్రామాల్లో ఏర్పాటు చేసిన చర్చలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బీసీ కాలనీ వద్ద వెలిసిన బెతేల్ షారున్ చర్చిలో జనసేన నియోజకవర్గ బాధ్యులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, పాస్టర్ ఆశీర్వాదం, బెంగళూరుకు చెందిన సాల్మన్ ఆరోగ్యరాజ్, బాబు, యేసు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని వివరించి కరుణామయుడు జననంతో పుణ్యమైంది, లోక రక్షకుడు చల్లని దీవెనతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సరోజినీ, అబ్రహం, విశ్వాసకులు పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చర్చిల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఎంపీపీ ఆధ్వర్యంలో గుండు గురుస్వామి చర్చికి 35 కిలోల కేకు 250 మందికి భోజనం, బాలగుంట చర్చికి 30 కిలోల కేకు, చిన్న నాడులో 10 కిలోల కేకు అందించినట్లు ఆయన తెలిపారు.

# శ్రీవారి భక్తులను మోసం చేసిన గత వైసీపీ ప్రభుత్వం

**- టీటీడీ కాటేజీల డిపాజిట్లు జగన్ అండ్ కో హుండి లోకి వేసారా?**
**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణ**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత వైసీపీ పాలనలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల కాటేజీలలో గదుల కోసం భక్తులు డిపాజిట్లు చేసిన సొమ్ము జగన్ అండ్ కో కు చేరిందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ఆరోపణలు చేశారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..టిటిడిలో ఇంకా పూర్తి ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు.గతంలో ఈ దోపిడీపై ప్రశ్నించిన పాపానికి తనపై కేసులు పెట్టారన్నారు.భక్తులు చేసిన డిపాజిట్లు ఎప్పటికైనా అకౌంట్లోకి వస్తాయని భ్రమ పడతారన్నారు.కానీ ఈ డబ్బు వైసీపీ ఖాతాలోకి వెళ్లిందని శ్రీవారి భక్తులకు తెలియదన్నారు.చివరికి శ్రీవారి హుండీలో వేసాం అనుకుంటారని, డిపాజిట్లు చేసిన భక్తులు తరలివచ్చి ఈ దోపిడీ బాగోతాన్ని బహిర్గతం చేయాలని కోరారు.టీటీడీలో వైసీపీ తిమింగళాలు ఇంకా ఉన్నాయన్నారు. అనంతరం వైకుంఠ ఏకాదశి స్థానిక భక్తులకు దర్శనం గురించి మాట్లాడుతూ..తాము కోరినట్లు భక్తులకు టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ పాలక మండలి



సమావేశంలో నిర్ణయించారని, అదేవిధంగా స్థానికలకు దర్శన భాగ్యం కల్పించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బిఆర్. నాయుడుకు పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మీడియా సమావేశంలో జన సైనికులు సుమన్ బాబు,మనోజ్, హేమంత్, కిషోర్,సాయి దేవ్,ఆది,సుమంత్, సుధాకర్,ముని తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సు

**ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి ఏఈ మురళి**

**తడ మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో తడ మండలం మాంబట్టు సబ్ స్టేషన్ పరిధిలోని రైతులకు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పైన విద్యుత్ పొదుపు పైన విద్యుత్ శాఖ ఏఈ మురళి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏఈ మురళి మాట్లాడుతూ రైతులు పారిశ్రామిక



వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏవైనా ఎదురైతే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా విద్యుత్ లైన్ల మరమ్మతులు నిర్వహించరాదని అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ ఏ విధంగా పొదుపు చేయాలి అన్న విషయాలకి అవగాహన కల్పించారు ప్రతి గృహ వినియోగదారులు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోలార్ రూట్ టాప్ ఏర్పాటు చేసుకోవడం వల్ల గృహానికి అవసరమయ్యే విద్యుత్తును విద్యుత్ వినియోగదారుడు ఉత్పత్తి చేసుకునే విధంగా ఈ పథకం ఉపయోగపడుతుందని విద్యుత్ శాఖ ఏఈ మురళి వినియోగదారులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు పారిశ్రామిక వినియోగదారులు తడ మండల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షుడుగా గెరిగ నాగరాజ.

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడుగా గెరిగ నాగరాజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రొంపిచెర్ల బీజేపీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మోటుమల్లెల గ్రామపంచాయతీ, బెస్తపల్లెకు చెందిన గెరిగ నాగరాజ ను ఎంపిక చేశారు. ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గెరిగ నాగరాజ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నానబాల కుమార్, వెంకటరమణ నాయుడు, శేషాద్రి నాయుడు, గోపికృష్ణ, వి. సుధాకర్ రెడ్డి, అశోక్, చంద్రయ్య, రేవతి, మంగమ్మ, హరిప్రసాద్, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మండలాధ్యక్షుడుగా కడియాల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నిక



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టి మండల అధ్యక్షుడుగా గడియాల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డిష్ రాజారెడ్డి పేర్కొన్నారు. చౌడేపల్లి లో బిజెపి బూత్ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు , పుంగనూరు నియోజకవర్గం బిజెపి కన్వీనియర్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పాయ్ 100 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నూతన మండల అధ్యక్షుడు కడియాల మనోహర్ మాట్లాడుతూ బిజెపి పతిష్టకు తాను పని చేస్తానని, కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ సమక్షేమం పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గాలి ప్రవీణ్ నాయుడు, మాదాస్ లోకేష్, గందోడు ప్రవీణ్, రత్నయ్య శేఖర్ బాబు, రెడ్డప్ప,మల్లిక రాణి,ఉత్తరాది గీత తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం ను విజయవంతం చేయండి : కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో పట్టణంలోని శ్రీ రామ మందిరం ఆవర ణలో మీడియా ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ 2025 జనవరి 5 వతేదిన విజయవాడ లో జరుగు హైందవ శంఖారావం బహిరంగ సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో జన సమీకరణతో వేలాది సంఖ్యలో హిందువులను తరలించి విజయవాడ సభను జయప్రదం చేయాలని ప్రతి హిందువు కోరారు. పార్టీలకు అతీతంగా అందరూ కలసి మన హైందవ ధర్మాన్ని కాపాడుకోవాలని కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, డిల్లీ, గోపాల్, సజ్జ హరీష్, బిందు, నాని, అమర్, పోలయ్య, హకీమ్, తదితులున్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో బాంబే హైకోర్టు న్యాయమూర్తి



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార ని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సి చందక్ కుటుంబ సమేతంగా ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద , ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులతో అశీర్వచన చేసిన తరువాత ఆలయ ఎఈఓ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని పటిష్ఠ భద్రత, చర్యలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి, ద్వాదశి జనవరి నెల (10-01-2024) నుండి (19-01-2024) వరకు జరిగే పర్వదినాలను పురస్కరించుకొని ఈ రోజు పోలీస్ అధికారులు. టీటీడీ ఈవో శ్యామలారావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి, జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీధర్‌తో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు భద్రతపై సమీక్షించారు. జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నగరంలో 9 ప్రాంతాలలో టోకెన్ జారీ చేయు కేంద్రాలను టీటీడీ వారు ఏర్పాటు చేశారని అక్కడ రద్దీకి తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైకుంఠఏకాదశి, ద్వాదశి పర్వదినాలతో పాటు 10 రోజుల పాటు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు చేసుకొనే విధంగా ఏర్పాట్లను టీటీడి చేసిందని, స్థానిక ప్రజలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అశేష భక్త జనం వచ్చే అవకాశం ఉన్నందున భద్రతాపరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో టీటీడీ వారు వైకుంఠ ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏకాదశి ద్వాదశి రోజులతో పాటు 10రోజులు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం వుంటుంది. కావున భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని టోకన్ల జారీచేయు కేంద్రాలలోని క్యూలైన్లలో తోపులాటలు జరుగకుండా, రద్దీని క్రమబద్ధికరించడానికి తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైకుంఠ ద్వారం దర్శనానికి టీటీడి వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, భద్రతా పరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆత్రుత పడకుండా సహనం వహించి తోపులాటకు అవకాశం ఇవ్వకుండా తిరుపతి నందు టోకెన్లు పొంది, ప్రశాంతమైన వాతావరణంలో వైకుంఠ ద్వారదర్శనం చేసుకుని టిటిడి వారి నియమ నిబంధనలు, సూచనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన, రవిమనోహర్ ఆచారి శాంతి భద్రత, గిరిధర ఎస్బి డిఎస్పి, తిరుపతి నగర పరిధిలోని డిఎస్పిలు, సిఐలు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేద పిల్లలకు కంప్యూటర్ శిక్షణ

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం తిరుపతి ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ తిరుపతి భాగస్వామ్యంతో డిసెంబర్ 24, 25 తేదీలలో 40 మంది నిరుపేద పిల్లల కోసం రెండు రోజులు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఉదయం 10:30 నుండి సాయంత్రం 4గంటల వరకు కేంద్రంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం తిరుపతి కంప్యూటర్లు, వాటి అప్లికేషన్లు అవగాహన లేని పిల్లల కోసం కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ డిజిటల్ యుగంలో కూడా చాలామంది గ్రామీణ పిల్లలు సామాజికంగా వెనుకబడిన పిల్లలు కంప్యూటర్ల వాటి విస్తరణపై అప్లికేషన్లు ప్రపంచాన్ని ఎలా మార్చారనే దాని గురించి ప్రాథమిక ఆలోచన లేదు అనేక అనేది చాలా కఠినమైన మరి అంగీకరించబడిన నిజం. ఈ రెండు రోజుల వర్క్‌షాపులో పిల్లలకు హార్డ్వేర్ అండ్ కంప్యూటర్ యొక్క ప్రాథమిక కార్యచరణ అంశాలను పరిచయం చేశారు కంప్యూటర్లు అసెంబ్లింగ్ చేయడం అనేది భాగాల యొక్క ప్రాథమిక కార్యాచరణతో వ్యవహరించబడినద ఆపరేటింగ్ సిస్టం మౌస్ డెస్కాక్ ఫీచర్లపై నియంత్రణ, ఆఫీస్ ప్రోగ్రాం వంటి రోజువారి ప్రాథమిక కార్యచరణ భావనాలు విద్యార్థులకు పరిచయం చేయబడ్డాయి మొత్తం రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి పూర్తి ప్రాక్టికల్ హ్యాండ్ ఎక్స్పోజర్‌తో ఉంటుంది. వివిధ ప్రభుత్వ పాఠశాలలో, తిరుపతిలోని అనాధ శరణాలకు చెందిన సుమారు 40 మంది నిరుపేద పిల్లలకు శిక్షణకార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీమతి తహససునిసా బేగం ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు అండ్ చైర్ పర్సన్ పిల్లలకు మధ్యాహ్న భోజనంతో పాటు సర్టిఫికెట్లు అండ్ సైన్స్ బొమ్మలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్ సపోర్ట్ చారిటబుల్ సభ్యులు రాజ్‌కుమార్, నాదముని లతా, సాగరిక, అంకయ్య వే ఫౌండేషన్ తిరుపతి కూడా పాల్గొన్నారు.





# యువగళం వినిపించుటకూ ఎస్వీయూ కళాకారులు పయనం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ, సాంస్కృతిక సంబంధాల విభాగం (డిఎస్‌డబ్ల్యూసిఏ) కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ నేతృత్వంలో ఎస్వియు యువ కళాకారులు చెన్నైలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నందు దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల సాంస్కృతిక కార్యక్రమాల పోటీలో పాల్గొనేందుకు పయనమయ్యారు. ఈ సాంస్కృతిక పోటీలో పాల్గొనేందుకు వర్సిటీ యువతరంగ్ 2024 నందు అద్భుత ప్రదర్శన చేసిన యువకళాకారులను ఎంపికైన బృందం బుధవారం మధ్యాహ్నం చెన్నైకి బయలుదేరి వెళ్ళింది. ఆ సాంస్కృతిక పోటీలన్నిటిలో ఎస్వీయూ పాల్గొననుంది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణలు వీరందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, పోటీలలో పాల్గొని విజయం సాధించలానీ ఆకాంక్షించారు.




# మహారాష్ట్ర గవర్నర్‌కి కోలా ఆనంద్ ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంనకు మహారాష్ట్ర గవర్నరు సీపీ రాధాకృష్ణన్‌కి కోలా ఆనంద్ స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వరా స్వామి శేషవస్త్రం కప్పి, దేవస్థానం తీర్థప్రసాదాలు, చిత్ర పటాన్ని ఇవ్వడం జరిగింది. గవర్నరుతో విఐపి లాంచ్‌లో కోలా ఆనంద్ ఆత్మీయ పలకరింపు చేసుకున్నారు. అసెంబ్లీ బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలసి గజ పూలమాలలతో దేవస్థానం శేషవస్త్రాలతో కోలా ఆనంద్ నేతృత్వంలో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మాజీ రైల్వే బోర్డు మెంబర్ అబ్బూరి పుల్లయ్య నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి. బాలాజీ, ఓబీసీ మోర్చ రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, చింతాం రాజా రాయల్, నరేష్ రాయల్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు సజ్జల హరీష్, జ్ఞానగారి పోలయ్య, గదిపాకుల యాతీష్, జీవి అమర్నాథ్, డిల్లీ కుమార్, పట్టణ యువమోర్చా ప్రధాన కార్యదర్శి రాఘవనాయుడుకుప్పం హరీష్ రెడ్డి, సురా బిందు కుమార్, జనం కోసం వేణు, ఐనూరు భాస్కర్, కార్తీక్ రెడ్డి, హకీమ్ సింగ్, అముదల మునిరాజ, సింగమాల గిరిధర్ సాయి, సిద్ధూ, నాని, చంద్రయ్య, హరీష్ పాల్గొన్నారు.



# అవినీతి, అక్రమార్కులను ప్రజాకోర్టులో శిక్షిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

విఫలం చెందిందని, అభివృద్ధి చేయాల్సింది పోయి దోపిడి చేసే విధంగా పాలన సాగుతుందని ఆరు నెలల సమయం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారని, ఇచ్చిన హామీలను ప్రభుత్వం గాలికి వదిలి వేయడంతో ఇక పోరుబాటకు వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ సిద్ధమయ్యిందని ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పెళ్లకూరు జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా చరవాణి ద్వారా సూర్య దినపత్రిక తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇసుక దోపిడి విచ్చలవిడిగా దోపిడి రాజ్యం సాగుతుందని ఆయన ఆరోపించారు. సులూరుపేట నియోజకవర్గంలో ప్రశాంతమైన సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఇసుక దోపిడి, మట్టి మాఫియాలకు అడ్డాగా మార్చేశారు. నంబర్ వన్ సుళ్లూరుపేట నియోజకవర్గంగా కావాల్సిన నియోజకవర్గాన్ని దానిని కష్టాల ఇసుక దోపిడీ, మట్టి మాఫియా సులూరుపేట నియోజకవర్గం గా ఎమ్మెల్యే అనుచరులు మార్చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ఇసుక దోపిడీ మట్టి మాఫియా ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ప్రజలకు సేవ చేయాల్సింది పోయి దోపిడీ పనిగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

ఈ అవినీతి అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలు అడ్డుకొని న్యాయస్థానాల ముందు సాక్షాధారలతో బయట పెడతామని హెచ్చరించారు. ప్రధానంగా నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో స్వర్ణముఖి నదిలో జేసీబీ పెట్టి ట్రాక్టర్లకు లోడ్ చేసి పగలంతా డంపింగ్ యార్డుకు తోలుతూ రాత్రుల్లో హిటాచీతో టిప్పర్లకు లోడ్ చేసి సరిహద్దులు దాటిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ స్వగ్రామంలోనే ఇసుక దోపిడి ఇలా విచ్చల విడిగా సాగిస్తుంటే నియోజకవర్గంలోని మిగి లిన ప్రాంతాలలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవాలని తెలియజేశారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతూ కోట్లు కూడబెట్టుకోవడం తప్ప ప్రజలకు చేసింది, చేస్తుంది ఏమి లేదన్నారు. మద్యం సిండికేట్ లకు తాము తలొగ్గె పరిస్థితి లేదని అలాగని అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. అలాగే నాయుడుపేట మండల పరిధిలోని కలిపేడు పంచాయతీ పరిధిలో ఉన్న మూర్తిరెడ్డిపాలెం, చిగురుపాడు పంచాయతీలలో పొర్లు కట్టలుతెగొట్టి స్వర్ణముఖి నదిలో ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ అక్రమంగా తరలించే చేస్తున్నారని చెప్పారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఇసుక మట్టి మాఫియా అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పూర్తి ఆధారాలతో కోర్టును ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## మనుస్మృతి ప్రతులను తగులబెట్టిన కెఎన్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరు గ్రామంలోని అంబేద్కర్ సెంటర్‌లో మనుస్మృతి ప్రతులను కులనిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఆధ్వర్యంలో తగులబెట్టారు. శూద్రులు వేదాలు చదవరాదని చదివితే నాలుకలు తెగ్గోయాలని,వింటే చెవుల్లో సీసం పోయాలని మనుస్మృతి శాసించిందని,శూద్ర కులాలను చదువుకు సంపదకు అధికారానికి ఆయుధానికి దూరంగా ఉంచే ఈ మనుస్మృతి ని నేను బహిరంగంగా తగలబెడుతున్నానని వేలాదిమంది అభిమానుల సమక్షంలో 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుస్మృతి ప్రతులను తగులబెట్టారని,ఆ స్ఫూర్తితో ఉమ్మడి నెల్లూరు జిల్లా కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఆధ్వర్యంలో ఏరూరు అంబేద్కర్ బొమ్మ వద్ద మనుస్మృతి దహనం కార్యక్రమం జరిగిందని కావలి బాలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కే పోలయ్య, కే చెన్నయ్య,కనకయ్య, జోషి, కుడమల నాగేంద్ర,ఈ మీరయ్య,తొండంనాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులచే సొంతింటి పనులు

### – తీవ్రంగా మండిపడ్డ కార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి బి.సి హాస్టల్‌లో పనిచేస్తున్నటువంటి శాంతమ్మ తమ ఇంటి పనినిమిత్తం హాస్టల్ విద్యార్థులను తీసుకొని వెళ్ళి పని చేయించుకున్నారని పత్రికల్లో వచ్చిన వార్తాకథనాల పై స్పందించిన సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాది గీత మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల వద్ద సొంతింటి పని చేయించుకున్న శాంతమ్మను వెంటనే విధుల నుండి తొలగించి,హాస్టల్ వార్డన్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆవిడ అన్నారు.కావున జిల్లా కలెక్టర్,బి.సి సంక్షేమ సంఘ అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళాల్సి ఉంటుందని ఆవిడ అన్నారు.

## మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### - తేదేపా సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "యేసుక్రీస్తు" ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.క్రిస్టియనలు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో బుధవారం క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం ,కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం కూటమి ప్రజా ప్రభుత్వ విధానమని ఆయన చెప్పారు.అందరూ సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఏసు క్రీస్తును కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు, చీరలు , స్వీట్లు , పండ్లు, అందజేశారు.

## మనుధర్మ శాస్త్ర ప్రతిమలు దహనం




**తిరుపతి రెవెన్యూ ,మేజర్ న్యూస్:** అస్పృశ్యత, సతీసహగమనం, కొన్ని వర్గాలకే విద్య, వైద్యం, సంపద, భూమి అనే అన్యాయమైన భావజాలంతో కూడిన మనుధర్మ శాస్త్రం భారతదేశంలో పనికిరాదని, ఈ దేశానికి బౌద్ధమే శరణ్యం అని బోధిసత్వ, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1925 డిసెంబర్ 25న మానవ సమూహానికి పనికిరాని ఈ మనుధర్మ శాస్త్రాన్ని తగలబెడుతున్నాను, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే నేను చర్చలకు సిద్ధం, దానికి సమాధానం చెప్పడానికి సిద్ధం, అని ఒక ఛాలెంజ్ చేసి, మను ధర్మశాస్త్రాన్ని తగలబెట్టారు. భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 సంవత్సరాల అయినప్పటికీ నేటికీ పాలకుల మెదడులలో మనుధర్మ శాస్త్రమే రాజ్యమేలుతున్నదని, భారత దేశ ప్రజలమైన మేము, భారత దేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకుని, సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని స్వేచ్ఛ సమానత్వము సోదర భావము ఉండాలని రాజ్యాంగం చెబితే నేటి పాలకులు, రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ, సమానత్వం లేని ఆర్థిక, సాంఘిక, రాజకీయ న్యాయం లేని పాలన కొనసాగిస్తూ నేడు నిస్సిగ్గుగా రాజ్యాంగ నిర్మాతని పార్లమెంటు సాక్షిగా అవమానిస్తున్న మనువాదులను ఈ దేశము నుండి వెలివేయాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, బహుజనుల రాజ్యాన్ని నిర్మించాలని, మరోమారు మనుధర్మ శాస్త్ర ప్రతిమను తిరుపతి అంబేద్కర్ భవన్ ముందు కాల్చి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పి పరమశివం, పుష్పరాజు, అంబేద్కర్ ఆర్మీ ఫౌండర్ డాక్టర్ గోపి, భారతీయ దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు ధన శేఖర్, అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులు పి ఇంద్రముని, సమతా సైనిక్ దళ్ నాయకులు, సి.రెడ్డప్ప, సదా, గిరి, అశోక్ సామ్రాట్, శరత్ తదితరులు పాల్గొన్నారు.